# దేశగతిని మార్చేది బీఆర్ఎస్సే

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరికలు

ధరూరు, నవంబర్ 11 : రాష్ట్రగతిని మార్చిన బీఆర్ఎస్ ప్రభుత్వమే మనకు పెద్ద దిక్కని ప్రజలు భావించి పార్టీకి అండగ నిలబడాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పథకాలకు ఆకర్షితులై బీజేపీ, కాంగ్రెస్, ఎన్‌హెచ్‌పీ పార్టీల నాయకులు కారెక్కగా వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మండల కేంద్రానికి చెందిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు తిరుమలేశ్, లేవన్న శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. మండలంలోని మన్నాపురం, మార్లబీడు, బురెడ్డిపల్లి గ్రామాల నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు పార్టీలో చేరారు. మార్లబీడు గ్రామంలో సర్పంచ్ సుజాత శ్రీరాములు ఆధ్వర్యంలో 50 మందికి పైగా గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనకు మంచి చేసేది కేసీఆర్, అండగ ఉండేది బీఆర్ఎస్ ప్రభుత్వం కాబట్టి అందరు కారు పార్టీలో వుండి ప్రజలను కార్ ఎక్కేలా చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాఘవేందర్‌రెడ్డి, ఆనంద్ రెడ్డి, నాగర్‌దొడ్డి వెంకట్రాములు, పటేల్ ప్రభాకర్‌రెడ్డి, పటేల్ భీంరెడ్డి పాల్గొన్నారు.


బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలతో ఎమ్మెల్యే బండ్ల


గట్టులో వృద్ధురాలితో మాట్లాడుతున్న సాకేత్‌రెడ్డి

### బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి : బండ్ల సాకేత్‌రెడ్డి

* గట్టులో ఇంటింటి ప్రచారం

గట్టు, నవంబర్ 11 : ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని మరోసారి ఆదరిస్తే గద్వాల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాడని బండ్ల సాకేత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'ఇంటింటికి కృష్ణన్న పలకరింపు' కార్యక్రమంలో భాగంగా ఆయన శనివారం ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. స్థానిక ఉమామహేశ్వర ఆలయంలో ఆయన పూజలు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోని సమైక్యాంధ్ర ప్రభుత్వంతో నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే జిల్లా కేంద్రం గద్వాలతో పాటు మండల కేంద్రాలు, పల్లెలు అభివృద్ధి చెందాయన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలుకాని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని చెప్పారు. సంక్షేమ ఫలం అందని గడప ఏదీలేదన్నారు. ఇన్నాళ్లు ప్రజల వైపు కన్నెత్తి చూడని ప్రతిపక్షాలు, ఇప్పుడు ఓట్ల కోసమే ప్రజల వద్దకు వస్తున్నాయన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి వారికి తగినబుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీఎస్‌సీసీఎఫ్‌ఎల్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపీపీ విజయ్‌కుమార్, పీఏసీసీఎస్ చైర్మన్ క్యామ వెంకటేశ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు బాసు హనుమంతు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, నాయకులు మోహన్‌గౌడ్, అంగడి బస్వరాజు, రామకృష్ణనాయుడు, హనుమంతురెడ్డి, జయసింహారెడ్డి, రాముునాయుడు, పాల్గొన్నారు.


బీఆర్ఎస్‌లో చేరిన వారితో గట్టుతిమ్మప్ప, రామకృష్ణారెడ్డి

### కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లోకి

గట్టు, నవంబర్ 11 : బీఆర్ఎస్ గెలిస్తేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని టీఎస్‌సీసీఎఫ్‌ఎల్ చైర్మన్ గట్టు తిమ్మప్ప స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి స్వగృహ ఆవరణలో శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాయాపురానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గట్టు తిమ్మప్ప మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్‌లు ప్రజలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రం ఏర్పడ్డాక బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి జరిగిందని కితాబిచ్చారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడా లేవన్నారు. మరోసారి బీఆర్ఎస్‌ను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రంగస్వామి, పీఏసీసీఎస్ మాజీ చైర్మన్ రాముడు, బూదెప్ప, నరేందర్‌రెడ్డి, రామునాయుడు, బజారి, సంతోశ్, భాస్కర్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిశిలా క్షేత్రంలో భక్తుల రద్దీ..


ఆలయంలో స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

మల్దకల్, నవంబర్ 11 : ఆదిశిలా క్షేత్రంలో వెలసిన స్వయంభూవ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా అర్చకులు రమేశ్‌చారి, రవిచారి, ధీరేంద్రదాస్, ఆలయ పూజారి ఆధ్వర్యంలో ఉదయం స్వామి వారికి బిందెసేవా, పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్వామి దర్శనానికి కర్నాటక రాష్ట్రం రాయిచూర్ జిల్లాకు చెందిన భక్తులు, కర్నూల్ జిల్లాకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం అధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. అలాగే సద్దలోనిపల్లిలె కృష్ణ స్వామిని భక్తులు దర్శించుకున్నారు. ఇంకా పాల్వాయిలోని అడవి ఆంజనేయ స్వామిని భక్తులు దర్శించుకున్నారు.

## సరిహద్దు ప్రాంతాల్లో పటిష్ట నిఘా

### జిల్లా ఆబ్కారీ సూపరింటెండెంట్ సైదులు


మాట్లాడుతున్న సూపరింటెండెంట్ సైదులు

గద్వాల అర్బన్, నవంబర్ 11 : సాధారణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా జిల్లా పరిధిలో ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని జిల్లా ఆబ్కారీ సూపరింటెండెంట్ సైదులు పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆబ్కారీ సర్కిల్ కార్యాలయంలో మద్యం తరలిస్తూ పట్టుబడిన కేసులపై ఆరా తీశారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రం రాయిచుర్ నుంచి తెలంగాణ రాష్ట్రం గద్వాల మార్గం సరిహద్దు నం దిన్నె శివారులో చెక్‌పోస్టు వద్ద పటిష్ట ఏర్పాట్లు చేశామన్నా రు. ఈ సందర్భంగా ముగ్గురు ఆబ్కారీ ఎసైలు, ఇద్దరు హెడ్ కానిస్టేబుల్, 8 మంది పోలీసులతో కూడిన బృందంతో 24 గంటలపాటు నిఘా ఉంచామన్నారు. దీంతో ప్రతివాహనాన్ని పకడ్బందీగా తనిఖీలు చేస్తున్నామన్నారు. మద్యం, డబ్బులు, ఇతర వస్తువులు తరలిస్తూ పట్టుబడితే వాహనం సీజ్‌తో పాటు వ్యక్తులపై లక్ష జరిమాన, ఐదేండ్ల జైలు శిక్షతో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటల పాటు స్టాటిక్ సర్వేలెన్స్ టీంలు పనిచేస్తున్నాయని, పరిమితికి మించి డబ్బులు కలిగి ఉన్న వాటికి సరైన పత్రాలు చూపించాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా ప్రజలు పూర్తిగా సహకరించాలని కోరారు.

## సర్వేనుపరి శీలించినవై ద్యాధికారులు

గద్వాల టౌన్, నవంబర్ 11 : వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని వైద్యాధికారులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలో 13వ వార్డులోని అర్బన్‌హెల్త్ సెంటర్‌ను సందర్శించి వ్యాక్సినేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. బుధ, శనివారల్లో పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు తప్పనిసరి ఇవ్వాలని చెప్పారు. అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలు, రిజిస్టర్, రికార్డులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు మధుసూదన్‌రెడ్డి, నర్సింహులు ఉన్నారు

## గుంతలతో ముప్పు..

గద్వాల టౌన్, నవంబర్ 11 : జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తాలో గుంతలు ప్రమాదభరితంగా మారింది. దీంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. అయితే కృష్ణవేణి చౌరస్తా నుంచి రాజీవ్‌మార్గ్‌కు వెళ్లే మార్గానికి ట్రాఫిక్ నియమ నిబంధనల మేరకు సిగ్నల్ పడిన వెంటనే ఫ్రీ లెఫ్ట్ ఉంటుంది. కాని గుంతలతో వెళ్లేందుకు వీలు లేకుండా పోయింది. దీంతో పూర్తి సిగ్నల్ పడే వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి ప్రయాణికులకు ఏర్పడింది. రాకపోకలకు ఇబ్బందిగా మారిందని వెంటనే తొలగించాలని ప్రయాణికులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదు. ట్రాఫిక్ పోలీసులు కాని, మున్సిపాలిటీ అధికారులు సమస్య ప్రయాణికుల సమస్య పరిష్కరించడంలో విఫలమయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఇరు శాఖల అధికారులు స్పందించి సమస్య పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


ప్రమాదంగా ఉన్న గుంత

## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

NAMASTHE TELANGANA CLASSIFIEDS

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ' 1 ' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
**Cont. 7799955358, 7799955357**
NT-MBNR

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

★ *హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244-All

**PLOT FOR SALE**

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314453

**DISTRIBUTORS WANTED**

★ Wanted 4G బ్రాండ్ పరోటా (Parota) ప్యాకెట్స్ మార్కెటింగ్ మరియు సేల్స్ కొరకు మండలాలు మరియు జిల్లాల వారీగా డిస్ట్రిబ్యూటర్లు కావలెను. 8074422844.
NT-320905-All

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**KIDNY STONES**

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

**HOUSE FOR SALE**

★ New House for Sale: 2BHK, Shadnagar, Bypass Road, 140 Sq.yards, Ready to move @ 46,00,000/-. Ph: 7780577647.
NT-314413

**BUSINESS OFFER**

★ మా ఫ్రాంచైసీ ద్వారా ఇంట్లో ఉంటూ Onlineలో మా Products Sales చేస్తూ రోజుకు 1500 to 2000 వరకు సంపాదించుకోండి. Investment: 35,000/-. 8885714703.
NT-320361-All

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794